بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 11.09.2020 (Telugu)**

# ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప అనుచరులైన హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి) సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 11.09.2020 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ. بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ. اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. الرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ. إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ. صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

ఈ రోజు ప్రస్తావించబడనున్న బద్రీ అనుచరుని పేరు హజ్రత్ బిలాల్ బిన్ రబాహ్. హజ్రత్ బిలాల్ తండ్రి పేరు రిబాహ్ కాగా, తల్లి పేరు హమామత్. హజ్రత్ బిలాల్ ఉమయ్యా బిన్ ఖలఫ్ గారి బానిసగా ఉండేవారు. హజ్రత్ బిలాల్ గోదుమ మరియు నలుపు వర్ణాల కలయిక రంగులో ఉంటారు. బక్కపల్చగా ఉండేవారు, కాని జుట్టు మాత్రం ఒత్తుగా ఉండేది. చెంపలు లోనికి వెళ్ళినట్లుగా కనిపించేవి. హజ్రత్ బిలాల్ అనేక వివాహాలు చేసుకున్నారు. వారి సతీమణులలో కొందరు అరబ్‌లోని గొప్పగొప్ప కుటుంబాలకు చెందిన వారు. వారి ఒక భార్యామణి పేరు హాలా బిన్త్ ఔఫ్, వీరు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారికి సోదరి. హజ్రత్ బిలాల్‌కు ఖాలిద్ అనే ఒక సోదరుడు, ఘఫీరా అనే ఒక సోదరి ఉన్నారు. హజ్రత్ బిలాల్ ఎబిసీనియా వాసులలో మొదటివారు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. అనగా ఎబిసీనియా ప్రాంతీయులలో అందరి కంటే ముందుగా విశ్వసించిన వారని అర్థం.

ఉర్వాహ్ బిన్త్ జుబైర్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ బిలాల్ బిన్ రబాహ్ ప్రారంభంలో ఇస్లాంను స్వీకరించిన వారిలో ఒకరు. వారు తమ నూతన ధర్మమును వీడనాడవలెనని వారిని అనేక బాధలకు గురిచేశారు. అయినా కూడ వారు ఏనాడు కూడ అశ్వాసుల కోరికను నెరవేర్చలేదు. ప్రజలు హజ్రత్ బిలాల్‌ను చిత్రహింసలకు గురి చేయుచున్నప్పుడు బిలాల్ అహద్ అహద్ అని పలికేవారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ బిలాల్ ఇస్లాంను స్వీకరించిన తరువాత వారి యజమానులు వారిని నేలపై పడుకోబెట్టి, వారి వీపుపై మొన తేలిన రాళ్ళను, ఆవు చర్మాన్ని వేసేవారు. ఆపై లాత్ మరియు ఉజ్జానే నీ దైవంగా అంగీకరించమని ఒత్తిడి చేసేవారు. కాని బిలాల్ మాత్రం అహద్ అహద్ అని ఉచ్చరించేవారు. ఒకసారి వారి యజమాని వద్దకు హజ్రత్ అబూబకర్ వచ్చి ఇంకా ఎన్ని రోజులు అతనిని అలా చిత్రహింసలకు గురి చేస్తారని మందలించారు. ఆపై హజ్రత్ అబూబకర్ వారి యజమానికి 7 ఔకియాలకు బదులుగా వారి నుండి బిలాల్‌ను కొనుగోలు చేసి స్వతంత్రాన్ని ప్రసాదించారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు: చిత్రహింసలకు గురి చేయబడుచున్న ఏడుగురు బానిసలకు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హ్ స్వతంత్రాన్ని కల్పించారు. వారిలో హజ్రత్ బిలాల్, హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహరహ్‌లు కూడ గలరు. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ఉమర్ ఇలా అనేవారు: హజ్రత్ అబూబకర్

మన నాయకుడు. మన నాయకుడైన హజ్రత్ బిలాల్‌ను వారు విడిపించారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ తాలా అన్‌హు ఇట్లనిరి. కొంత కాలం తరువాత అల్లాహ్ తాలా ముసల్మానులకు మదీనాలో ప్రశాంతతను అందించినాడు. ఫలితముగా వారు స్వతంత్రముగా నమాజ్‌లు చదువుకునేవారు. ఆ క్రమంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బిలాల్‌ను అజాన్ ఇచ్చుటకు నియమించారు. ఈ నిగ్రోజాతికి చెందిన బానిస బిలాల్ అజాన్ ఇచ్చునప్పుడు అష్‌హద్ అల్లా ఇలాహా ఇల్లల్లాహ్ అని పలుకుటకు బదులుగా అస్‌హద్ అల్లా ఇలాహా ఇల్లల్లాహ్ అని పలుకేవారు. వారి పరిస్థితి తెలియని మదీనా వాసులు ఈ పదాలను విని నవ్వుకునేవారు. ఒకసారి బిలాల్ అజాన్ వింటూ మదీనా ప్రజలు నవ్వుచుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చూశారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల వైపు చూస్తూ మీరు బిలాల్ అజాన్‌ను విని నవ్వుచున్నారా?, కాని అల్లాహ్ తాలా అతని అజాన్‌ను విని సింహాసనంపై సంతోషిస్తున్నాడు అని హెచ్చరించారు. ఒక విధముగా హుజూర్ (స) గతంలో జరిగిన ఘటనను గుర్తుచేస్తున్నారు. బిలాల్ షీన్ అని పలుకలేక పోవడాన్నే మీరు చూస్తున్నారు. షీన్ మరియు సీన్ అనే అక్షరాలలో ఏమి ఉన్నది? దగదగ మండిపోతున్న ఎండలో కాలిపోతున్న ఇసుకపై బట్టలు లేకుండా పడుకోబెట్టి ఆపై వారి చాతిపై దుష్టులు పాదరక్షకులతోనే ఎగిరి గంతులేసేవారు. అంతేగాకా నీకు ఇప్పటికైనా బుద్ధి వచ్చిందా? రాలేదా? అని అడుగేవారు. కాని బిలాల్ మాత్రం సరిగా పలుక రాకున్నను అహద్ అహద్ అని దేవుని ఏకత్వంనకు సాక్ష్యాన్ని ఇస్తూ, తన విధేయతను, సిద్ధాంతమును, పటిష్ట విశ్వాస హృదయ సాక్షాన్ని ఇచ్చేవారు. కావున వారి అస్‌హద్ అనేక మంది అష్‌హద్ కన్న చాలా గొప్పది అనే విషయం అల్లాహ్ తెలుసు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని హజ్రత్ బిలాల్ విశ్వసించిన నాటి ఆరంభ రోజులను గూర్చి తెల్పుచూ ఒకచోట ఇలా వ్రాసారు. ఆరంభ ముస్లింలలో ఒకరైన హజ్రత్ ఖబ్బాబ్ రజియల్లాహ్ తాలా అన్‌హు మొదట బైఅత్ చేశారా? లేకా బిలాల్ మొదట బైఅత్ చేశారా? అనే విషయంలో భిన్నాభిప్రాయాలు గలవు. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బానిస మరియు ఒక స్వతంత్రుడు ఇరువురు అందరికంటే ముందుగా నన్ను స్వీకరించారు అని తెల్పినారు. కొందరు ఈ వాఖ్యముకు అర్థముగా హజ్రత్ బిలాల్ మరియు హజ్రత్ అబూబకర్ అని పేర్కొన్నారు. మరి కొందరు అబూ బకర్ మరియు ఖబ్బాబ్ అని పేర్కొన్నారు.

అత్తబ్ఖాతుల్ కుబ్రాలో ఈ విధముగా వ్రాసి వుంది. హజ్రత్ బిలాల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో బదర్, ఉహద్, ఖందఖ్‌లతో పాటు ఇతర యుద్ధాలన్నింటిలో పాల్గొన్నారు. బదర్ యుద్ధంలో ఇస్లాంకు బద్ధ శత్రువైన హజ్రత్ బిలాల్ ఉమయ్యా బిన్ ఖలఫ్‌ను హతమార్చెను. పైగా అతడు హజ్రత్ బిలాత్ ఇస్లాంను స్వీకరించినందున చాలా చిత్రహింసలకు గురి చేసేవాడు. ఉమయ్యా బిన్ ఖలఫ్ హత్యోద్ధాంతం బుఖారి షరీఫ్‌లో పేర్కొనబడింది. ఈ వాఖ్యమును ఖబీబ్ బిన్ అసాఫ్ ప్రస్తావనలో కూడ ఆ హత్యోద్ధాంతంను వివరముగా తెలిపాను.

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ బిలాల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సెక్రటరిగా లేదా కోశాధికారిగా కూడ వ్యవహరించేవారు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇలా అన్నారు: అల్లాహ్ కొరకు నన్ను ఎన్ని ఇబ్బందులకు గురి చేశారనగా, నా అంతగా ఇతరులెవరిని ఇబ్బందులకు గురి చేయలేదు. అల్లాహ్ కొరకు నన్ను ఎంతగా భయభ్రాంతులకు గురి చేశారనగా నా అంతగా మరెవరిని భయభ్రాంతులకు గురి చేయలేదు. ప్రతి మూడవ రోజు నాకు, బిలాల్‌కు తినడానికి ఏమి దొరికేది కాదు. కేవలం కొద్ది మోతాదులోనే లభించేది. ఎంతో తక్కువ స్థాయిలో భోజనం లభించేది.

తరువాత హజ్రత్ బిలాల్ మొట్ట మొదటి అజాన్ ఇచ్చువ్యక్తిగా కూడ భాగ్యమును పొందాడు. హజ్రత్ బిలాల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవించినంత కాలం ప్రయాణంలోను, ఇంట్లోను అజాన్ ఇచ్చువ్యక్తిగానే కొనసాగారు. ఇస్లాం చరిత్రలో అజాన్ ఇచ్చిన మొట్ట మొదటి వ్యక్తి కూడ బిలాల్ గారే.

ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు:

నమాజ్‌కు పిలిపించడం కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శంఖం ఊదించాలని నిర్ణయించారు. ఆ తరువాత గట్టిగా పిలవడం చేయాలిఅని నిర్ణయించడం జరిగింది. ఇది బుఖారికి చెందిన హదీస్. ఆ కథనములో ఈ విధముగా గలదు: నమాజ్ సమయంలో శంఖమును పూరించాలని అనుచరులు సలహాలు ఇచ్చారు. ఆ తరువాత హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ ఒక కలను చూసారు. అందులో వారికి ఆకుపచ్చని రెండు వస్త్రాలు ధరించిన ఒక వ్యక్తి ఒక శంఖమును చేత పట్టుకొని ఉన్నట్లుగా కనిపించాడు. అందుకు నేను ఆ కలలోనే ఆ వ్యక్తిని ఓ దేవుని దాసుడా! నాకు ఆ శంఖమును అమ్మగలవా? అని నేను అడిగాను. అందుకు దీనితో ఏమి చేసుకుంటావు? అని నన్ను ప్రశ్నించెను. అందుకు నేను దాని ద్వారా నేను ప్రజలను నమాజ్‌కు పిలుస్తాను అని సమాధానమిచ్చాను. అప్పుడు అతడు ఇంతకన్న గొప్ప విధానమును నీకు తెలుపనా? అని ప్రశ్నించారు. అందుకు నేను అవును అని సమాధాన మిచ్చాను. అప్పుడు నాకు అతడు ఈ అజాన్ పదాలను నేర్పించినాడు. అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్, అష్హదు అన్ లా ఇలాహా ఇల్లల్లాహ్ అష్హదు అన్ లా ఇలాహా ఇల్లల్లాహ్, అష్హదు అన్న ముహమ్మదుర్రసూలుల్లాహ్ అష్హదు అన్న ముహమ్మదుర్రసూలుల్లాహ్, హయ్యా అల స్వలాత్ హయ్యా అల స్వలాత్, హయ్యా అలల్ ఫలహ్ హయ్యా అలల్ ఫలహ్ అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్, లా ఇలాహా ఇల్లల్లాహ్. మరల కథకుడు ఇలా తెల్పినాడు: హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ ఇంట్లో నుండి బయలుదేరి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తన కలను గూర్చి వివరముగా తెల్పినారు. వారు ఈ విధముగా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం నేను కలలో రెండు పచ్చటి వస్త్రాలు ధరించిన వ్యక్తిని చూశాను. అతడు శంఖాన్ని పట్టుకొని నిలబడ్డాడు. ఆ తరువాత జరిగిన సంభాషణలను అజాన్ పదాలను వినిపించాడు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో మీ మిత్రుడు ఒక కలను చూశాడు అని తెల్పినారు. ఆ తరువాత హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్‌తో నీవు మస్జిద్‌కు వెళ్ళిఅక్కడ బిలాల్ ఉంటాడు, అతనికి ఈ పదాలను నేర్పించుము, అతడు గట్టిగా అజాన్ ఇచ్చును అని సూచించారు. ఎందుకనగా నీ కంటే వారే గట్టిగా అజాన్ ఇవ్వగలరని కూడ చెప్పారు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ ఇలా తెల్పినారు. నేను బిలాల్‌తో కలసి మస్జిద్‌కు వెళ్ళాను. వారికి నేను ఈ పదాలు నేర్పుచుండగా వారు గట్టిగా అజాన్ ఇవ్వడం ప్రారంభించారు. హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ఈ అజాన్ పదాలను విని ఇంటి నుండి హుజూర్ (స) వద్దకు చేరుకొని ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని ప్రమాణం! నేను కూడ వారు చూసినట్లుగానే ఈ పదాలతో అజాన్ ఇవ్వడాన్ని కలలో చూశాను. మొత్తానికి ఆ విధముగా ప్రస్తుతం ఉన్నటు వంటి అజాన్ విధానం ప్రారంభమైనది. అలా ప్రారంభమైన విధానం ఎంతగొప్పగా, అందముగా ఉన్నదనగా, అంతకు మించిన మరొక విధానం ఎక్కడ లేకుండెను. ఆ విధముగా మొత్తానికి ప్రతి రోజు సార్లు ఇస్లామీయ ప్రపంచములో ప్రతి పట్టణంలో, ప్రతి నగరంలో ప్రతి గ్రామంలో ప్రతి మస్జిద్‌లో దేవుని ఏకత్వం మరియు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వంను గూర్చిన పిలుపు ఎలుగెత్తి చాటడం జరుగుతుంది. ఈ అజాన్ ఇస్లామీయ బోధనలకు సారంశం. ఎంతో అందముగా, ఆకర్షవంతముగా ఈ పదాలు ప్రజల నాడి వద్దకు చేరుకుంటున్నాయి.

మూసా బిన్ ముహమ్మద్ తన తండ్రి ద్వారా ఈ విధముగా ఉల్లేఖించారు: హ్రజత్ బిలాల్ అజాన్ ఇచ్చిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేయుటకు వారి గుమ్మం ముందు నిలబడి హయ్యా అలస్వలాత్, హయ్యా అలల్ ఫలహ్, అస్వలాత్ యా రసూలుల్లాహ్ ! అని అనేవారు. అనగా నమాజ్ కొరకు రండి, విజయము కొరకు రండి,నమాజ్ సమయం అయినది ఓ రసూలుల్లాహ్ అని అర్థం. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి రావడంను హ్రజత్ బిలాల్ చూసి వెంటనే అఖామత్ పలికేవారు.

ఇక్కడ వివరముగా తెలుపబడలేదు. ఇమాం మెహ్‌రాబ్‌లోకి వచ్చినప్పుడు అఖామత్ ఇవ్వడం జరుగుతుంది. మొత్తానికి కథనానికి సరైన విధముగా అనువాదం చేయలేదు, లేదా స్పష్టమైన విధముగా వివరించలేదు. మొత్తానికి ఇమాం మెహ్‌రాబ్‌కు వచ్చిన తరువాతయే అఖామత్ ఇవ్వడం సరైన విధానం. సునన్ ఇబ్నే మాజాలక్ష హ్రజత్ బిలాల్ ఇలా ఉల్లేఖించారు: వారు ఫజర్ నామాజ్ గురించి తెలియజేయుటకు దైవ ప్రవక్త సల్లల్లాహు

అలైహి వసల్లం వద్దకు చేరుకోగా, హుజూర్ (స) పడుకొని ఉన్నారని వారికి తెలుపడం జరిగింది. అందుకు హ్రజత్ బిలాల్ అస్సలాతు ఖైరుమ్ మినన్నౌమ్, అస్సలాతు ఖైరుమ్ మినన్నౌమ్ అని పలికేవారు. అలా ఫజర్ నమాజ్ కొరకు ఇచ్చునట్టి అజాన్‌లో ఈ పదాలను కలుపడం జరిగింది.

ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావింతును. వారి అంత్యక్రియ ప్రార్థనలు కూడ చదువబడును. అందుకే అనుచరుని మిగతా విషయములు తర్వాత తెలుపబడును. మొదటి జనాజ చిరంజీవి రవూఫ్ బిన్ మఖ్సూద్ జూనియర్ బెల్జియమ్ ది. జామిఅ అహ్మదియ్య యు.కె.లో ఇతడు విద్యార్థిగా వుండెను. 4 సెప్టెంబర్ తేదీన ఇతడు మృతి చెందెను. اناللهواناالیهراجعون .రెండవ జనాజ జఫర్ ఇఖ్బాల్ ఖురైషి గారిది. వీరు నాయిబ్ అమీర్ జిల్లా ఇస్లామాబాద్‌గా వుండిరి. వీరు 3 సెప్టెంబర్ తేదీన 87 సం॥ల వయసులో మృతి చెందారు. اناللهواناالیهراجعون. మరో జనాజ ఆనరేబుల్ కాబీనె కావాజా సెనిగాల్ గారిది. 24 ఆగస్టు తేదీన 85 సం॥ల వయసులో మృతి చెందారు. اناللهواناالیهراجعون. మరో జనాజ గౌ॥ ముబష్షిర్ లతీఫ్ గారిది. వీరు సుప్రీం కోర్టులో అడ్వకేట్‌గా వుండిరి. ఇంతకు ముందు లాహోర్‌లో వుండగా ప్రస్తుతం కెనడాలో వుండిరి. 85 సం॥ల వయసులో 5 మే తేదీన వీరు మృతి చెందిరి. اناللهواناالیهراجعون. నమాజ్ తర్వాత వీరందరి జనాజ నమాజ్ జదివించబడును. ఇన్‌షాఅల్లాహ్.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ
اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ اَنْ
لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ، عِبَادَ اللّٰهِ رحمكم الله اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ
وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ لَعَلَّكُمْ
تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, ranslation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |